సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,5 మార్చి 2025



# ఎం.ఎస్.ఎం.ఇ ఔట్‌రీచ్ ప్రోగ్రాం సద్వినియోగం చేసుకోండి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఎం.ఎస్.ఎం.ఇ ఔట్‌రీచ్ ప్రోగ్రాం యువ పారిశ్రామికవేత్తలు మహిళలు సద్వినియోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదిగి ఆర్థిక పురోగతి సాధించాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వైజాగ్ జోనల్ హెడ్ శాలిని మీనన్, ముంబై సెంట్రల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ జి.ఎన్.వి.రమణ పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో గల ప్రజ్ఞా ఫంక్షన్ హాల్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ఔట్రీచ్ ప్రోగ్రాం అవగాహన సదస్సులు నిర్వహించారు. కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాకినాడ రీజినల్ హెడ్ సాయి మనోహర్ కాకి అధ్యక్షత వహించగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వైజాగ్ జోనల్ హెడ్ శాలిని మీనన్, ముంబై సెంట్రల్ ఆఫీస్ జీఎం జి.ఎన్.వి. రమణ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిధులు శాలిని మీనన్, జి.ఎన్.వి. రమణ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న వివిధ పథకాలను తెలియజేశారు. అదేవిధంగా సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం గణపతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను వాటి వివరాలను తెలియజేశారు. డిఆర్డిఏ పిడి ఏ.శ్రీనివాసరావు మహిళా స్వయం శక్తి సంఘాలకు ప్రభుత్వ అందిస్తున్న పథకాలను తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ పథకాల ద్వారా రుణాల పొందిన లబ్ధిదారులకు అతిథులు చేతుల మీదుగా సాంక్షన్ లెటర్స్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిజివల్ ఆఫీస్ సిబ్బంది, వివిధ బ్యాంకుల సీనియర్ మేనేజర్లు, మేనేజర్లు, సిబ్బంది, పారిశ్రామికవేత్తలు, రుణగ్రహీతలు పాల్గొన్నారు.

# "పేరాబత్తుల" గెలుపు చరిత్రాత్మకం



- కూటమిపై విశ్వాసంతోనే అఖండ మెజార్టీ
- నాయకులు,కార్యకర్తలు చేసిన కృషి మరువలేనిది
- కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టభద్రులఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం చరిత్రాత్మకమని కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. వలసపాకల గ్రామంలో కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి సత్యనారాయణ మూర్తి, అనంతలక్ష్మి నివాసం వద్ద ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంమొదటి ప్రాధాన్యత ఓట్లతోనే అత్యధిక మెజారిటీతో గెలవడంపై హర్షంవ్యక్తం చేస్తూ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈసందర్భంగా కోఆర్డినేటర్ పిల్లి సత్య నారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ.. ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలో ఎన్నడూ లేని విధంగా తొలిసారి కూటమి అభ్యర్థి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 77,461 మెజార్టీతో అఖండమైన గెలుపు సాధించడం చరిత్రాత్మకమనిఅన్నారు.కూటమి పాలనపై విశ్వాసంతోనే ప్రజలందరూ ఏకమై రాజశేఖరంకు ఘన విజయాన్ని అందించారని అన్నారు. ఈ గెలుపులో కీలకంగా క్లస్టర్ ఇన్చార్జిలు,బూత్ ఇన్చార్జిలు, పిఓసీలు వ్యవహరించారని అన్నారు.ప్రతీ 30 మంది పట్టభద్రులకు ఒక నాయకుడికి బాధ్యతలు అప్పగించామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే మెగా డీఎస్సి ద్వారా 16,337 టీచర్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు.తల్లికి వందనం కూడా విద్యాసంవత్సరంలో ప్రారంభిస్తారని అన్నారు.అధినేతలు చంద్రబాబు, లోకేష్, మా పిలుపును శిరసావహించి నాడు కూటమి ఎంఎల్ఏ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించారని, నేడు కార్యకర్తలు, నాయకులు సుమారు మూడు నెలల పాటు అహర్నిశలు "పేరాబత్తుల" కోసం శ్రమించి కష్టపడ్డారని,వారుపడ్డ కష్టం వలనే పట్టభద్రుల వివరాలు లభ్యమయ్యాయని, వారి ఇండ్లకు వెళ్లి ఓటు అభ్యర్థించడానికి వీలు కుదిరిందని కొనియాడారు.కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఓడించాలని తెరవెనుక కుట్రలు చేసి జగన్ చతికిలపడ్డాడని ఎద్దేవా చేశారు. జగన్‌ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే కూటమిపై విశ్వాసంతో మూడు ఎమ్మెల్సీలు అఖండమైన మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో రాజ్యసభ ఎంపీగా సానా సతీష్, ఎమ్మెల్సీగా పేరబత్తుల రాజశేఖరం గెలుపొందడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.కూటమి అధికారం చేపట్టిన తొమ్మిది నెలల్లో ప్రజలకు ప్రభుత్వముపై వ్యతిరేకత ఉందన్న వైసిపిప్రచారం అసత్యమని తేలిపోయిందన్నారు.

కాకినాడ రూరల్ నియోజకవర్గంలో సుమారు 9వేల ఓట్లు పోలయ్యాయని, నియోజకవర్గంలోని కరప మండలంలో సుమారు 74%,కాకినాడరూరల్‌లోసుమారు61%ఓట్లుపోలయ్యాయని, కొందరికి వారు పనిచేస్తున్న సంస్థలలో సెలవులు మంజూరు కాకపోవడం,ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం, దూరప్రాంతలలో ఉద్యోగం చేస్తున్నవారికి సమయానికి టికెట్స్ దొరకకపోవడం, పోలింగ్ సమయం సాయంత్రం వరకు ఉంటుందన్న అపోహలోమిగతావారుఓటు వినియోగించుకోలేదని తెలిపారు. ఈ సందర్భంగా పేరాబత్తుల గెలుపును స్వాగతిస్తూ తెదేపా నాయకులు, కార్యకర్తల నడుమ కేకు కటింగ్ చేసి పంచిపెట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టించి పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులను పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో పూతరేకుల వర్తక సంఘం ఏర్పాటు

- నాణ్యమైన పూతరేకుల అమ్మకమే లక్ష్యం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురంలో కల్తీ లేని పూతరేకుల అమ్మకమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఉండాలని వ్యాపారులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మంగళవారం ఆత్రేయపురం టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన పూతరేకుల తయారీదారుల సమావేశంలో సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాసా బసవయ్య, ఉపాధ్యక్షులుగా యాతం నాగ శివకుమార్, కార్యదర్శిగా మట్ట బాలసుబ్రమణ్యం, కోశాధికారిగా చిన్నం సురేష్ బాబు, తదితరులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్రేయపురం అంటే పూతరేకులు తయారీకి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉందని, దానిని కల్తీ నెయ్యి పేరుతో పాడుచేయొద్దని, ప్రతి ఒక్కరు బ్రాండెడ్ నెయ్యిని వాడి గ్రామ ప్రతిష్టను కాపాడాలని కోరారు. మొన్న జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో పూతరేకులు తయారు చేసే తయారీదారులందరూ ఇటీవల కాలంలో కల్తీ నెయ్యి ఆరోపణలు వెలివెత్తుతున్న నేపథ్యంలో కల్తీని నివారించడానికి, వీలైతే అడ్డుకోవడానికి తయారీదారులందరూ ప్రధానంగా పూతరేకులు వ్యాపారం విస్తరించడానికి, కల్తీ నెయ్యి, పదార్థాలను నివారించి వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. అందరూ వివిధ డైరీలకు చెందిన నాణ్యమైన నెయ్యిని, పదార్థాలను వినియోగించాలని నిర్ణయించారు. తయారీదారుల సమస్యలను సైతం చర్చించారు. పూతరేకుల ధరలను సైతం నియంత్రించాలని, ప్యాకింగ్ మెటీరియల్స్ సైతం వినియోగదారుల ఆరోగ్యం కాపాడే విధంగా ఉండాలని సంఘ సభ్యులు నిర్ణయించారు. కుటీర పరిశ్రమగా పూతరేకులు తయారీ పరిశ్రమ విస్తరించడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్దల సహకారం అవసరమవుతుందని, అందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ పూతరేకులు తయారిపై ఆధారపడి వేలాదిమంది నిరుపేదలు, ముఖ్యంగా మహిళలు ఉపాధి పొందుతున్నందున, ఈ పరిశ్రమ విస్తరణకు వినియోగదారులు, ప్రజలు అందరూ సహకరించాల్సిందిగా సంఘ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ అల్లం ప్రసాద్ సూచనలు ఇచ్చారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి మంగళవారం రాజమండ్రికి చెందిన డా. పెద్దు మిథున్ చక్రవర్తి, డా. ఉషాకిరణ్ దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామివారి చరిత్ర గురించి వివరించి స్వామి దర్శనం చేయించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, స్వామివారి చిత్రపటం అందించారు.

## నేటి నుండి ఆత్రేయపురం లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురంలో వేంచేసియున్న శ్రీ మహాగణపతి, భక్తాంజనేయ, జ్ఞాన సరస్వతి సహిత శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి పదవ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుండి ఈనెల 9వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు ఆలయ శాశ్వత ధర్మకర్త పాతపాటి వెంకటసత్యనారాయణ రాజు దేవస్థానం మేనేజర్ గోరింట వినయ్ కుమార్ రాజు తెలిపారు.ఈసందర్భంగా పుణ్యా వచనం, దీక్షాధారణ, అకల్మస హెూమం,పుట్టమన్ను తెచ్చుట,అంకురార్పణ, అగ్నిమధనం, వాస్తు పూజ, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తాం న్నారు. రాత్రి శేష వాహన సేవఉంటుందన్నారు.ఈ మేరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఎన్‌సిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా 54వ అంతర్జాతీయ భద్రత దినోత్సవం





**కాకినాడరూరల్,మేజర్‌న్యూస్ :** 54వ నేషనల్‌సేఫ్టీడేను పురస్కరించుకుని కాకినాడ రూరల్ మండలం వాకలపూడి ఎన్‌సీఎస్ ఇండస్ట్రీలో అంతర్జాతీయ భద్రత దినోత్సవం సంబంధించి ఉద్యోగులకు సిబ్బందికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిఎం విజయ్ కుమార్, హెచ్ఆర్ హెడ్ పిఎస్ఎన్ మూర్తి, జిఎం సాయిరాం మరియు సేఫ్టీ మేనేజర్ సాయికృష్ణలు మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా కాపాడుకోవాలంటే సేఫ్టీ మెథడ్స్ ను తప్పక పాటించాలని, ఉద్యోగుల భద్రత, సిబ్బంది భద్రత యాజమాన్యం యొక్క బాధ్యతగా తీసుకోవాలని, అందుకు తగ్గట్టుగా సేఫ్టీ మెథడ్స్ ని పాటించాలని తెలిపారు. అదేవిధంగా సేఫ్టీ మెథడ్స్ పాటించే విధానాన్ని ఉద్యోగులకు సిబ్బందికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. రిలయన్స్ ఎస్సార్లు మాట్లాడుతూ ప్రతి ఒక్క సిబ్బంది ఉద్యోగి బాధ్యత సేఫ్టీ మెథడ్స్ ను పాటించే విధంగా ఉండాలని తమ ప్రాణాలు రక్షించుకోవాలని తెలిపారు.ఈసందర్భంగా సూర్యారావుపేట హైస్కూల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మేనేజర్ రమణ, భోగేశ్వరరావు, ఎస్ఎస్ఎస్ మేనేజర్ రామన్, లక్ష్మణ్, రాఘవ, రిలయన్స్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన పేరాబత్తుల రాజశేఖరం





**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం అవసరమైన కోటాకు మించి ఓట్లు సాధించి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. సోమ, మంగళవారాల్లో స్థానిక సర్. సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు శ్రీధర్, రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 28 టేబుళ్లపై సోమవారం ఉదయం 8.00 గంటలకు ప్రారంభించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటకు పూర్తయింది. ఈ ఎన్నికల్లో మొత్తం పోలైన 2,18,997 ఓట్ల లెక్కింపులో 19,789 చెల్లని ఓట్లు పోను మిగిలిన 1,99,208 వ్యాలీడ్ ఓట్లలో పేరా బత్తుల రాజశేఖరంకు 1,24,702 ఓట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో పోటీచేసిన పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు 47,241 ఓట్లు, జి.వి. సుందర్ కు 16,183 ఓట్లు లభించాయి. మొత్తం 8 రౌండ్లలో 1,24,702 ఓట్లతో పేరాబత్తుల రాజశేఖరం సాధించారు. పేరాబత్తుల రాజశేఖరం డిటైల్ తొలి కౌంటింగ్ లోనే 1,24,702 ఓట్లు లభించడంతో ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు ధృవపత్రాన్ని అందజేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు,డిఎస్పీ శ్రావణ కుమార్ సమర్థవంతంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి రౌండులో 16,520, రెండవ రౌండులో 16,212, 3వ రౌండ్ లో 16,191, 4వ రౌండ్‌లో 15,482, 5వరౌండ్ లో 15,632, 6వ రౌండ్ లో 16,254, ఏడవ రౌండ్ లో 16,040, 8వ రౌండ్ లో 12,371, మొత్తం 1,24,702 ఓట్లు లభించాయి. పిడి ఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులుకు మొదటి రౌండులో 5,815, రెండవ రౌండులో 5,421, 3వ రౌండ్‌లో 5,570, 4వ రౌండ్‌లో 6,446, 5వరౌండ్ లో 6,413, 6వ రౌండ్ లో 5,949, ఏడవ రౌండ్ లో 5,654, 8వ రౌండ్ లో 5,973 మొత్తం 47,241 ఓట్లు లభించాయి. జి.వి. సుందర్ కు మొదటి రౌండులో 1,968, రెండవ రౌండులో 2,238, 3వ రౌండ్ లో 2,119, 4వ రౌండ్‌లో 2,484, 5వ రౌండ్ లో 2,208, 6వ రౌండ్ లో 1,741, ఏడవ రౌండ్ లో 2,106, 8వ రౌండ్ లో 1,319 మొత్తం 16,183 ఓట్లు లభించాయి.ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులకు పోలైన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి...పేరాబత్తుల రాజశేఖరం 1,24.702, కాట్రు నాగబాబు 565, షేక్ హుస్సేన్ 394, కట్టా వేణుగోపాలకృష్ణ (వేగోకట్టా) 1,017,కాంద్రేగుల నరసింహం 364, కాళ్ళూరి కృష్ణమోహన్ 190, కుక్కల గోవిందరాజు 269, కునుకు హేమకుమారి 956, కైల లావణ్య 365,గౌతం బాబు కొల్లు 317, చిక్కాల దుర్గారావు 665, తాళ్లూరి రమేష్ 201, దత్తాత్రేయ నోరి 567, దిడ్ల వీర రాఘవులు (డి.వి.రాఘవులు) 47,241,దొరబాబు యాళ్ల 303, నీతిపూడి సత్యనారాయణ 161, పినిపే నాగభూషణ వర్మ 68,పిప్పళ్ళ సుప్రజ 479, పేపకాయల రాజేంద్ర (శుభ) 199,బొడ్డు శ్రీనివాసరావు 152, బొమ్మనబోయిన వి.ఎస్.ఆర్. మూర్తి119, బొమ్మిడి సన్నీరాజ్ 398, బందారు రామమోహన్ రావు 709, భీమేశ్వరరావు చిక్క 254, మాకి దేవీప్రసాద్, 146 మెర్ల శాస్త్రులు 103, మోకన అంబేద్కర్129, రాజపూడి 95,జి.టి.రామారావు39, రేవులగడ్డ ముఖేష్ బాబు 96, వానపల్లి శివగణేష్ 772, శ్రీనివాస్ విష్ణువర్ధుల 190, యం.శ్రీనివాసరావు (యం.ఎస్.ఆర్) 41, జి.వి. సుందర్ 16,183, హాసన్ షరీఫ్‌లకు 759 ఓట్లు పోలయ్యాయి.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో బిఎఫ్ఎస్ఐ స్కిల్ సెక్టార్ కౌన్సిల్ సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) బిఎఫ్ఎస్ఐ స్కిల్ సెక్టార్ కౌన్సిల్ సమావేశం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్.నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏఈడిపి కాలేజీల కోఆర్డినేటర్లు మరియు ప్రిన్సిపాల్స్ పాల్గొని బిఎఫ్ఎస్ఐ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ యొక్క అభివృద్ధి, సహకార కార్యక్రమాలపై చర్చించారు. బిఎఫ్ఎస్ఐ స్కిల్ కౌన్సిల్ సెక్టార్ సంస్థాగత అధిపతి నబ్రూన్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరై, కార్యక్రమ లక్ష్యాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై విలువైన సమాచారాన్ని అందించారు. ఏ ఈ డి పి( అప్రెంటిస్ యంబాడెడ్ డిగ్రీ ప్రోగ్రాం) కాలేజీల కోఆర్డినేటర్లు మరియు ప్రిన్సిపాల్స్ ఈ సమావేశంలో చురుకుగా పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి కోర్సు కు సంబంధించిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కోర్సు ఉద్యోగాలు సాధించడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నబ్రూన్ చక్రవర్తి మాట్లాడుతూ సాధారణమైన డిగ్రీలు చేయడం కన్నా నైపుణ్య అభివృద్ధి కోర్సులు చేయడం వలన విద్యార్థులకు చాలా మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బి ఎఫ్ ఎస్ ఐ అధ్యాపక బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రిస్ప్ సంస్థ కోఆర్డినేటర్ నాగేశ్ బాబు, కామర్స్ విభాగాధిపతి డా. ఎస్.ఏ.జి.అన్సర్ అలీ, వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి శ్రీమూర్తి మరియు బీఎస్ఎఫ్ఐ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పరిధిలో ఉత్తమ లైన్‌మెన్‌గా కుంచె సింహాచలం



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు అదుబాటులో వుండే విభాగాలలో ఒకటైన విద్యుత్ శాఖలో అత్యధిక ప్రతిభ కనభరిచిన అధికారులకు విద్యుత్ శాఖ ఉన్నాధికారులు అవార్డు ప్రతిభాపత్రాలు అందజేసారు. మార్చి4న లైన్ మెన్స్ డే సందర్భగా జగ్గంపేట డివిజన్ విద్యుత్ కార్యాలయం నందు లైన్ మెన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామములో విద్యుత్ శాఖ లైన్ మెన్ గా బాధ్యత చేపట్టిన కుంచె సింహాచం ఉత్తమ లైన్ మెన్ అవార్డు అందుకున్నారు. జగ్గంపేట డివిజనల్ ఇంజనీర్, వీరభద్రరావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రాజశేఖరం, ఏలేశ్వరం ఏ ఈ. గోదావరి సూర్యనారాయణల చేతుల మీదుగా ఈ అవార్డును, ప్రశంసా పత్రాన్ని లైన్ మెన్ కుంచె సింహాచలముకు అందజేశారు. ఈ సందర్భంగా డి ఈ వీరభద్రరావు డివిజన్ పరిధిలో వున్న లైన్ మెన్ లకు లైన్ మెన్స్ డే శుభ్యాంక్షలు తెలిపారు. అవార్డు గ్రహీత సింహాచలం మట్లాడుతూ ఉత్తమ లైన్ మెన్ గా ఎంపిక చేసి అవార్డు అందించిన, డి ఈ,వీరభద్రరావు, ఏ డి ఈ, రాజశేఖర్, ఏ ఈ సూర్యనారాయణ లకు పై అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మీరందిచిన గౌరవం నాకు నా బాధ్యతను ఇంకా రెట్టింపు చేసిందని అన్నారు. నిరంతరం విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ సకాలంలో సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## వర్క్‌ఫ్రం హెూం సర్వే పూర్తి చేయాలి - ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తున్న వర్క్ ఫ్రం హెూం సర్వే మండలంలో త్వరితగతిన చేపట్టాలని, ఈ నెల 8వ తేదీ నాటికి 100% పూర్తి చేయాలని ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ఉదయం నుండి గోపాయలంక, అల్లవరం, బోడసకుర్రు తదితర గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే తీరును ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. 35,441 మంది పౌరుల వివరాలు నమోదు చేయాల్సి ఉండగా ఇప్పటికి 3713 మంది వివరాలు సర్వే ద్వారా యాప్‌లో నమోదు చేయగా, బ్యాలన్స్ సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బంది బాబ్జీ, షమ్మి, లోవరాజు, అర్జున్ పాల్గొన్నారు.

## పోలీసు వ్యవస్థలో ఎస్డిఆర్ఎఫ్ సేవలు కీలకం

- కమాండెంట్ నాగేంద్రరావు



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఏపీఎస్పీ మూడవ బెటాలియన్ క్యాంప్ నందు ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బందికి కమాండెంట్ ఎం.నాగేంద్ర రావు రెండు వారాలు శిక్షణ ప్రారంభించారు. ముందుగా అడిషనల్ కమాండెంట్ ఎస్.దేవానందరావు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో ఎస్‌డిఆర్ఎఫ్ చాలా ప్రాముఖ్యమైనదని ఎటువంటి వ్యక్తికైనా ఆపదలో ఉన్నప్పుడు వారిని రక్షించడానికి ముందు ఉంటుందని, ఎస్‌డిఆర్ఎఫ్ ను మొట్ట మొదటిసారిగా మూడవ బెటాలియన్‌లోనే ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. తదుపరి కమాండెంట్ ఎం. నాగేంద్రరావు మాట్లాడుతూ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉంది అని, అలాగే మన రాష్ట్రంలో కూడా 2017 సంవత్సరం ప్రారంభించడం జరిగిందని, ఇది రోజురోజుకి అభివృద్ధి చెందుతూ మంచి గుర్తింపు తెచ్చుకుంటుందని, మూడవ బెటాలియన్ ఏపీఎస్పీ ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది తిత్లి తుఫాన్ సమయంలోనూ, దేవిపట్నం కచ్చులూరు బోటు తిరగబడినప్పుడు, ఈమధ్య విజయవాడ సింధు నగర్ అర్బన్ ప్లాంట్‌లో కూడా మంచి ప్రతిభ కనబరిచిందని, అలాగే మంచి ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రత్యేకంగా రివార్డ్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్‌డిఆర్ఎఫ్ సిబ్బంది ఉపయోగించే సామాగ్రిని కమాండెంట్‌కి చూపించి వాటి పనితీరును వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ మోహన్ రావుఅసిస్టెంట్ కమాండంట్ బి.చంద్రశేఖర్, ఆర్ఐ లు రాము, విఠలేశ్వరరావు, రవిశంకర్, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం,
5 మార్చి 2025


## సత్యదేవుని దర్శించుకున్న ఎండోమెంట్ సూపరింటెండెంట్ ఇంజనీర్



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారా యణస్వామివారి దర్శనార్థం ఎండోమెంట్స్ ఎన్వేవ్ మరియు సూపరింటెండెంట్ ఇంజనీర్ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు దేవస్థానం ఈవో వి.సుబ్బారావు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం అందించుగా దేవస్థానం ఈవో శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

## గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం



తొండంగి, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం బెండపూడి గ్రామంలో 10 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్ల శంకుస్థాపనతో జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో రహదారి మార్గం సరళతరంగా ఉందని కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డ నాటనుండి గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పొలిటి బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య గ్రామంలోని మౌలిక వసతులు, గ్రామాల అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం ధ్యేయంగా మౌలిక వసతుల కల్పనలో అభివృద్ధి మార్గంలో నడిపించడానికి కృషి చేస్తున్నారని వారికి మేము ఎప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో బెండపూడి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సాధనాల నూకరాజు, బిజెపి తుని నియోజకవర్గం కన్వీనర్ వెలుగుల గోపాలకృష్ణ, తొండంగి మండలం జనసేనపార్టీ అధ్యక్షుడు బెండపూడి నాయుడు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో భవిత పాఠశాలల అభివృద్ధికి చర్యలు

**– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని ఏడు మండలాల్లోని భవిత పాఠశాలలు అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో భవిత పాఠశాలలు అభివృద్ధి చేయుటకు ఏజెన్సీ డీఈవో, ఐసిడిఎస్ సిడిపిఓ, అన్ని మండలాల భవిత పాఠశాలల ఉపాధ్యాయులతో మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్.కల్పశ్రీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని మండలాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, వివిధ పాఠశాలలలో మానసిక వికలాంగులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంధత్వం, తక్కువ దృష్టి, వినికిడి లోపం, భాషణం లోపం, మస్తిష్క మెదడు పక్షవాతం, నిర్దిష్ట అభ్యాసన వైకల్యం, మానసిక వైకల్యం బుద్ధి మంద్యత, చలన వైకల్యం/శారీరక వైకల్యం, మరుగుజ్జుతనం, కుష్టు వ్యాధి నయాగ్రస్తులు, బహుళ వైకల్యం, అటిజం, దీర్ఘకాలిక నరాల సమస్య, కండరాలు క్షీణిత, బహుళనాడి వ్యవస్థలో బలహీనత, మానసిక రుగ్మత, యాసిడ్ దాడి బాధితులు, దళ సేమియా, రక్తం గడ్డ కట్టని స్థితి, కొడవలి కరణ రక్తహీనత, మెదడు నుండి నరాల బలహీనత మొత్తం 21 వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ప్రతి గ్రామంలో సర్వే చేసి నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను పివో ఆదేశించారు. ఈ సర్వేలో అంగన్వాడీ కార్యకర్తలు భాగస్వాములు కావాలన్నారు. ఒక్కొక్క భవిత పాఠశాలలో ఏ పరికరాలు ఉన్నవి, అదేవిధంగా మౌలిక సదుపాయాలు ఉన్నది లేనిది ఆయన ఆరా తీశారు. ఒక్కొక్క భవిత పాఠశాలలో ఎంతమంది ఉన్నది, అదేవిధంగా మండల స్థాయిలో ప్రస్తుతం ఎంతమంది మానసిక పిల్లలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీ ప్రాంతంలోని వికలాంగ బాలబాలికలకు వికలాంగ మెడికల్ సర్టిఫికెట్లు, పింఛన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలో ఆరు సంవత్సరాలు లోపు పిల్లలందరూ ఏ స్థితిలో ఉన్నది సర్వే చేయాలన్నారు. ఈ సర్వేను ఏజెన్సీ డిఈఓ పర్యవేక్షించాలన్నారు.రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ మానసిక బాల బాలికలు ఒక్కొక్కరికి ఐడీ క్రియేట్ చేయాలన్నారు. మూగ పిల్లలకు సాధ్యమైనంతవరకు మాటలు వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రతీరోజు భవిత పాఠశాలలు ఎన్ని గంటలు నుండి ఎన్ని గంటల వరకు పనిచేయుచున్నవి ఆమె ఆరా తీశారు. భవిత పాఠశాలలలో ఏ వయసు బాలబాలికలను జాయిన్ చేసుకుంటున్నది ఆమె ఆరా తీశారు. వికలాంగ బాలబాలికలు ఉన్న గ్రామాలలో మంచి సేవలు అందించాలన్నారు. ప్రతీ గ్రామంలో పోలియో వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. కొంతమంది వికలాంగులకు పెయింటింగ్, మెకానిజం శిక్షణపై అవగాహన కల్పించాలని కోరారు. వికలాంగ బాలబాలికలు చదువుపై దృష్టి మళ్లించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, సిడిపిఓ సంధ్యారాణి, యస్ఏ అర్చన రమణి అన్ని మండలాల భవిత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా పేరాబత్తుల విజయం...
## తెలుగు తమ్ముళ్లు విజయోత్సవ ర్యాలీ



**కోటనందూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించడం పట్ల కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గాడి రాజబాబు ఆధ్వర్యంలో మండల మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వెలగా వెంకట కృష్ణారావు పిలుపుమేరకు మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఈ విజయోత్సవ ర్యాలీలో పాల్గొని స్వీట్లు పంచుకొని విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య నాయకత్వంలో తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి పెద్ద ఎత్తున కృషి చేశారని, కోటనందూరు మండలంలో 77% పోలింగ్ అయితే రాజశేఖర్ గెలుపు కూడా 77 వేల ఓట్లతో విజయం సాధించడం చాలా ఆనందమని తెలియజేశారు. ఎమ్మెల్సీగా గెలిచిన రాజశేఖర్‌కి అభినందనలు తెలియజేశారు. ఓట్లు వేసి గెలిపించిన పట్టబద్రులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజు, అంకంరెడ్డి రమేష్, పెనుముచ్చు నాగేశ్వరరావు, బోడపాటి సత్యనారాయణ వాసం నాగేశ్వరరావు, సామినీడి కృష్ణార్జునుడు, బైలపూడి శ్రీరామ్మూర్తి, ఎర్ర సత్యనారాయణ, అంకారెడ్డి వెంకటేష్, రుత్తల సీతయ్య, చిటికెల సత్యనారాయణ, యల్లపు వెంకటరమణ, మందపాటి రమణ, పెద్ద ఎత్తున కార్యకర్తలు,తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన డ్వామా పిడి



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, కట్ట మూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి పనులను మంగళ వారం కాకినాడ జిల్లా డ్వామా పిడి అడపా వెంకటలక్ష్మీ పరిశీలించారు. దీనిలో భాగంగా రాయన్న చెరువులో నిర్వహిస్తున్న చెరువు పనులలో ఉపాధి కూలీల మస్తర్ రోల్‌ను తనిఖీ చేశారు. అనంతరం గోకులం షెడ్‌ను, ఉపాధి నిధులుతో వేస్తున్న సిసి రోడ్డును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎపిఓ డి.సుధీర్, జె.ఇ. వి.సతీష్, టిఏ కె.శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్.ఏ. కె.వీరబాబు, ఉపాధి మేట్లు, ఉపాధి కూలీలు ఉన్నారు. దీనిలో భాగంగా ఎపిడి భానుప్రకాష్, మండలంలోని కొండపల్లి గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణ పరిధిలోని స్థానిక దర్గాసెంటర్ హెచ్.పి. పెట్రోల్ బంక్ ఎదురుగా డ్రైనేజి సమీపంలో గుర్తు తెలియని సుమారు 35 నుంచి 45సం.ల వయసు గల పురుషుడు ఈ నెల 1వ తేదిన అర్ధరాత్రి అపస్మారక స్థితిలో పడి ఉండడంతో చుట్టుప్రక్కల వారు స్పందించి, కాకినాడ ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం జాయిన్ చేయగా, అక్కడ వైద్యం పొందుతూ 2వ తేది రాత్రి మరణించినట్లు ఎస్సై వి.మౌనిక తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆచూకీ తెలిసినవారు పెద్దాపురం ఎస్సై 9440904846కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

## రాజ్యాంగ విరుద్ధంగా పాలన చేస్తున్న చంద్రబాబు రాజీనామా చేయాలి -ఒమ్మి రఘురామ్



జగ్గంపేట, మేజర్ న్యూస్ : చంద్రబాబు వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించాలి రాజ్యాంగ బద్దంగా పదవులుపొంది, రాజ్యాంగాన్ని అనుసరించి పక్షపాతం కానీ, రాగద్వేషాలు కానీ లేకుండా పాలన చేస్తామని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈరోజు రాజ్యాంగ విరుద్ధంగా కొందరికే పరిపాలన చేస్తామని, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి సానుభూతిపరులకు ప్రత్యక్షంగా పరోక్షంగా మేలు చేసే పనులు చేయొద్దని అలా చేస్తే పాముకు పాలు పోసినట్లే అని పేర్కొనడం రాజ్యాంగాన్ని అతిక్రమించడమే అవుతుందని, దానికి బాధ్యత వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు తన పదవికి రాజీనామా చేయాలని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు ఒమ్మి రఘురామ్ డిమాండ్ చేశారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు 14 సంవత్సరాల పైబడి నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన ఆయన ఈరకంగా వ్యాఖ్యానించడం జగన్మోహన్ రెడ్డిగారు అన్నా, వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ వారన్నా ఆయనకున్న భయానికి నిదర్శనం అన్నారు. ఇదంతా చంద్రబాబు సగం మంది అర్హులకు పథకాలు ఎగ్గొట్టే కుట్రలో భాగం అన్నారు. కూటమిలో అధికారం పంచుకున్న జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గానీ, బీజేపీ గానీ ఇప్పటికి స్పందించకపోవడం వారు కూడా రాజ్యాంగ విరుద్ధంగా కొందరికే పాలన అందించనున్నారా? అన్నది స్పష్టం చేయాలన్నారు. గత పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కులాలు, మాటలు,ప్రాంతాలు,పార్టీలు కూడా చూడకుండా పాలన చేసారాని అది విజన్ ఉన్న నాయకుడు లక్షణం అని రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేసే నాయకుని లక్షణం అన్నారు. ప్రజలకు మేలు చేయాలన్నా పదవిని, భాధ్యతను హుందాగా నిర్వర్తించాలన్నా కావలసినది అనుభవం కాదని మంచి మనసు, అర్హులకు మేలు చేయాలనే సంకల్పం అన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఆ సంకల్పం మెండుగా ఉందన్నారు.చంద్రబాబు ఎప్పుడు అందరివాడు కాదు అని ఆయన దృష్టిలో ప్రజలు అంటే తెలుగుదేశం వారు మాత్రమే అని అందులో జనసేన, బీజేపీ వారు ఉన్నారో లేరో కూడా అనుమానమే అన్నారు. ముఖ్యమంత్రి గా అందరూ వాడు ఉండాలని కొందరివాడు కొనసాగడం రాజ్యాంగ విరుద్ధం అని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# దళారీలతో మోసపోకుండా జీడి పిక్కలు కోనుగోలు

**– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో జీడిపిక్కల రైతులు దళారుల బారిన పడి మోసపోకుండా జీడిపిక్కలు కొనుగోలు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం ఏజెన్సీ ఏడు మండలాల జీడిపిక్కల రైతులు, జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్ ప్రతినిధులు, ఎన్జీవో ప్రతినిధులతో ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జీడిపిక్కల రైతులకు అధిక వడ్డీతో కొంతమంది వ్యాపారస్తులు సంతకాలు పెట్టించుకుని డబ్బులు ఇచ్చి వేధించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. జీడిపిక్కల రైతులకు బ్యాంకులు ద్వారా రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. గతంలో వీడీవీకేలు ద్వారా 70 మెట్రిక్ టన్నుల జీడిపిక్కలు కొనుగోలు చేయడం జరిగిందని, అదేవిధంగా ఈ సంవత్సరం 100 మెట్రిక్ టన్నుల జీడిపిక్కలు కొనే లక్ష్యం పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. జీడి మామిడి పిక్కల రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా అదేవిధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఏజెన్సీలో జీడిమామిడి పిక్కల తూకంలో రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో గిరిజన రైతుల ఉత్పత్తులకు సంబంధించి యాప్ ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు చేసిన జీడిపిక్కలు ఎక్కడికక్కడ ప్రాసెసింగ్ చేసి మార్కెటింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏజెన్సీలో గిరిజన రైతులకు ఐటీడీఏ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. గిరిజన జీడి మామిడి తోటల రైతులకు పురుగు మందులు, యంత్రాలు సరఫరా చేయాలని రైతులు ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో ఏపీవో జనరల్ డి.ఎన్.వి.రమణ, పిహెచ్ఓ కె.చిట్టిబాబు, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, నవజీవన్ స్వచ్ఛంద సేవా సంస్థ పి.శ్రీనివాస్, విడిఓలు యం.నాగేశ్వరరావు, ఎ.నాగేశ్వరరావు, ఉద్యానవనశాఖ సబ్ అసిస్టెంట్లు నూకరాజు, నాగరాజు, అబ్బాయి రెడ్డి, శోభన్‌బాబు, జీడి మామిడి రైతులు, జీడి పిక్కల ప్రాసెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టబద్రుల తీర్పు చారిత్రాత్మకం



- ఇది సమిష్టి విజయం.. ఇదే స్ఫూర్తి కొనసాగిద్దాం
- ఎన్డీఏ కూటమి పాలన పట్ల అన్ని వర్గాల్లో సంతృప్తి
- పేరాబత్తుల గెలుపుతో రామచంద్రపురంలో మెగా విజయోత్సవ సంబరాలు
- ఇది పట్టభద్రుల విజయం.. ఎన్డీఏ కూటమికి జయం
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో రామచంద్రపురంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రాతినిధ్యం వహిస్తున్న రామచంద్రపురం నియోజవర్గంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, కూటమి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక రాజగోపాల్ సెంటర్లో ఆనందోత్సవాల మధ్య విజయోత్సవ సంబరాలు చేసి, కేకును కోసి,పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి అలుపెరగని కృషి చేసిన మంత్రి సుభాష్‌కు, ఎంపీ, ఎమ్మెల్యేలకు, ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యావంతులైన పట్టభద్రులు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం చూసి కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించారని ప్రశంసించారు. అటు ఉమ్మడి కృష్ణ -గుంటూరులోనూ, ఇటు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లోనూ కూటమి అభ్యర్థుల భారీ విజయం చారిత్రాత్మకమన్నారు. ఈ విజయం పట్టభద్రులదేనని, రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తూ చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని కొనియాడారు. ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్‌కు భారీ మెజార్టీ అందించి విద్యావంతులంతా కూటమి ప్రభుత్వ పక్షాన ఉన్నారని మరోసారి రుజువు చేశారన్నారు. సమర్థుడైన పేరాబత్తులను మండలికి ఎమ్మెల్సీగా ఎన్నిక చేసి కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేసిన పట్టభద్రులకు, గెలుపుకు కృషి చేసిన కూటమి నాయకులకు వాసంశెట్టి సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, బిజెపి నాయకులు కర్రి చిట్టిబాబు లు మాట్లాడుతూ ఇది సమిష్టి విజయమని, ఇదే స్ఫూర్తిని రానున్న స్థానిక ఎన్నికల్లోను ఐక్యంగా కొనసాగిద్దామన్నారు. రామచంద్రపురం నియోజవర్గం నుంచి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషిచేసిన మంత్రి సుభాష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పట్ట భద్రుల ఎన్నికల్లో గెలుపు కారమైన ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు - బాచినేని శ్రీకాంత్




**ఎటపాక: మేజర్ న్యూస్ :** తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్ట భద్రుల ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ఓటర్లకు, గెలుపుకు కృషి చేసిన రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవికి, సీనియర్ నాయకులకు, కూటమి పార్టీ మండల అధ్యక్షులకు, బూత్ ఇన్చార్జిలకు, నియోజవర్గ ఇన్చార్జిలకు, బిఓసి వారియర్స్ కు, ఓటర్లను బూత్ వరకు తీసుకువచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని మరియు ధన్యవాదాలు తెలుపుతున్నానని రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఏసీ,ఐటిడిపి ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ తెలిపారు.

## పిఠాపురం కేంద్రంగా పాలిటెక్నిక్ పాలీసెట్

- ఏప్రిల్ 30న పాలిటెక్నికల్ పాలిసెట్ ప్రవేశ పరీక్షలు
- పిఠాపురం పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ అక్కుల మురళి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పాలిటెక్నికల్ పాలిసెట్ ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 30వ తేదీన జరుగుతుందని పిఠాపురం పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ అక్కుల మురళి తెలిపారు. పాలీసెట్ ప్రవేశ పరీక్షలు, దరఖాస్తు విధానంపై మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు.

పాలీసెట్ ప్రవేశ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల అయిందని, రాష్ట్రంలో పాలీసెట్ ప్రవేశ పరీక్షలు గాను 69 కేంద్రాలను కేటాయించినట్టు తెలిపారు. కాకినాడ జిల్లాలో కాకినాడతో పాటు పిఠాపురం కేంద్రంగా పాలీసెట్ ప్రవేశపరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రవేశ పరీక్షలు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు జరుగుతుందని, పదవతరగతి ఉత్తీర్ణులు అయిన వారితోపాటు ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాసే వారు కూడా పాలీసెట్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవచ్చుని, వెబ్సైట్లోకి వెళ్లి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులు రూ. 100/- వంద రూపాయలు, బీసీ, ఓసి అభ్యర్థులు అయితే రూ. 400/- రూపాయలు ఫీజు చెల్లించాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం స్థానిక పిఠాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా రిజిస్టర్ చేసుకుంటే ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు ఉండదని, ఇదేగాక పాలిటెక్నికల్ కోర్సులో చేరడం వల్ల 100 శాతం ఉద్యోగాలు గ్యారెంటీ అన్నారు. పిఠాపురం గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో డిప్లొమా ఇన్ మెకానికల్ లో 66 సీట్లు మరియు సివిల్ ఇంజనీరింగ్ లో 66 మంది పిల్లలు చదువుకునే అవకాశం ఉంటుందిని, కళాశాలలో ఈసారి పాలిటెక్నికల్ కోర్సుల్లో చేరే మొదటి సంవత్సరం విద్యార్థులకు మెస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. నిష్ణాతులైన మరియు అనుభవం కలిగిన డాక్టరేట్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన అధ్యాపకులు వున్నారని, తద్వారా పేద పిల్లలకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించడం జరుగుతుందన్నారు.

## లైంగిక వేధింపు చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించాలి

**– డిఎల్ఎస్ఎ కార్యదర్శి ఎస్.శ్రీలక్ష్మి**




**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** మహిళలు పనిచేసే ఆఫీసుల్లో, ప్రాంతాలలో, మహిళలపై లైంగిక వేధింపు చట్టాలు గురించిన పూర్తి అవగాహనను, మహిళలకు కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎస్. శ్రీలక్ష్మి, ఎస్పి డీ నరసింహ కిషోర్ లు పేర్కొన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో మంగళవారం మహిళ దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా మహిళ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, జిల్లా న్యాయ సేవధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీలక్ష్మి మాట్లాడుతూ, 1987లో సుప్రీం కోర్టులో, పేద బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు, వృద్దులకు ఉచితన్యాయ సేవలనందించాలనే ఆశయంతో,రూపొందించబడిన,న్యాయసేవాధికారసంస్థ సేవల గురించి, వారికి అవగాహన కల్పించి, వారికి న్యాయం చేకూరే విధంగా, అందరూ, సేవా దృక్పథంతో, సహాయ సహకారాలాన్నీ అందించాలని, మహిళా రక్షక కానిస్టేబుల్స్ కు సూచించారు. ఎస్పీ డి నరసింహ కిషోర్ మాట్లాడుతూ, అనుకోని సంఘటన జరగక ముందే, ముందు జాగ్రత్తగా, మహిళా రక్షక కానిస్టేబుల్స్, అనుమానితులకు హెచ్చరికలు చేయాలని అన్నారు. మహిళల రక్షణకై, రూపొందించిన గృహ హింస చట్టం 498ఏలో ఉద్దేశింపబడిన విస్తృత న్యాయన్ని, బాధిత మహిళలకు అందించాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని అన్నారు.ఎన్ని చట్టాలు చేస్తున్నా, మహిళలకు ఆశించినంత స్థాయిలో అందించలేక పోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. మహిళల రక్షణ కోసం జిల్లాలో ప్రత్యేక మహిళ రక్షక దళం ఎర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా శిశు మహిళా అధికారి కె.విజయ్ కుమారి మాట్లాడుతూ, అనాథ పిల్లల, మహిళల రక్షణకై, ప్రతీ మండలంలో మా కార్యాలయ సిబ్బంది, రక్షణ కల్పిస్తున్నదని, చట్ట రీత్యా, నిర్ణీత నగదు అందించి, సహాయ సహకారాలాందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, మహిళా రక్షక కానిస్టేబుల్స్, లీగల్ వాలంటీర్స్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత కేంద్రంను పరిశీలించిన ఎంఈఓ వి.ఆర్.కె.చౌదరి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక మహాత్మా గాంధి మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌లో సమగ్ర శిక్షా ద్వారా నడపబడుతున్న భవిత కేంద్రం నందు మంగళవారం పెద్దాపురం మండల విద్యాశాఖాధికారి-2 వి.ఆర్.కె.చౌదరి ఫిజియోథెరపి పరిశీలించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపి కేంద్రంలో ప్రతీ మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించబడుతుందని భవిత పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఓ తెలిపారు. మండలంలోని శారీరక వైకల్యం, మెదడు పక్షవాతం గల దివ్యాంగ పిల్లలకు ఈ భవిత కేంద్రంలో ప్రతీ మంగళవారం జరిగే ఫిజియోథెరపి సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలనిన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు, ఫిజియోథెరపిస్ట్ వి.అపర్ణ, భవిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి సర్కిల్ పరిధిలోని రాజవొమ్మంగి,జడ్డంగి పోలీస్టేషన్‌లను జిల్లా ఎస్పి అమిత్ బర్దర్ మంగళవారం రాత్రి తనిఖీచేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సిఐ కార్యాలయంలో రికార్డులు, రెండు స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. డిఎస్పి ప్రశాంత్ కుమార్, సిఐ ఎన్ సన్యాసి నాయుడు, ఎస్ఐ చిన్నబాబు, ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఫెన్సింగ్ క్రీడలో రాష్ట్ర స్థాయిలో 'లక్ష్య' విద్యార్థులకు గోల్డ్ మెడల్

**- జాతీయ స్థాయికి ఎంపిక**





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మార్చి ఒకటవ తారీఖున ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో గల ఏకత్వ పబ్లిక్ స్కూలులో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (అండర్-14) ఫెన్సింగ్ పోటీలలో 13 జిల్లాలకు చెందిన 165 మంది ఫెన్సింగ్ క్రీడాకారులు పాల్గొనగా, లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు నల్లమిల్లి శేష రిషిత్ రెడ్డి మరియు ఆప్తి వర్ణిక శేఖర్ వ్యక్తిగత విభాగాల నుండి జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలకు ఎంపికయ్యారు. ఈ ఫెన్సింగ్ క్రీడలలో లక్ష్యా విద్యార్థులు వ్యక్తిగత మరియు జట్టు విభాగాలలో పాల్గొని బంగారం, రజతం, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. వ్యక్తిగత విభాగంలో నల్లమిల్లి శేష రిషిత్ రెడ్డి (బంగారం), ఆప్తి వర్ణిక శేఖర్ (కాంస్యం) పతకాలను సొంతం చేసుకుని జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడలకు ఎంపికయ్యారు. జట్టు విభాగంలో నల్లమిల్లి శేష రిషిత్ రెడ్డి (బంగారు పతకం), ఆప్తి వర్ణికశేఖర్ (రజత పతకం), నల్లమిల్లి భవ్య సహజ రెడ్డి (రజతం), ఎల్.బృహతి ఖడ్గ (కాంస్య పతకం), బి.లక్ష్మి కృతిక (కాంస్య పతకం), అన్యజైన్ (రజత పతకం), ఎ.పర్ణిక (రజత పతకం), కె.నిహాంత్ సత్య సింహ (కాంస్య పతకం), పి.విరాజ్ (బంగారు పతకం), ఎ.హితేష్ జై ధన్విన్ (బంగారు పతకం) గెలుచుకోవడం జరిగింది.

ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా॥ ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ లక్ష్యా ఇంటర్ నేషనల్ స్కూలు విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటుగా వివిధ రంగాలలో నైపుణ్యం కనబరిచే విధంగా తయారు చేస్తున్నందుకు ప్రిన్సిపల్ వందనా బొహరా, ఫెన్సింగ్ ట్రైనింగ్ అధినేత సతీష్ లను అభినందించారు. లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ సుగుణ మాట్లాడుతూ లక్ష్యా పాఠశాల తరపున ఫెన్సింగ్ క్రీడలలో పాల్గొని పతకాలను సాధించిన తమ విద్యార్థులను జాతీయ స్థాయిలో ఎంపిక అయ్యే విధంగా ట్రైనింగ్ ఇచ్చిన ఫెన్సింగ్ మాష్టార్ సతీష్‌కి లక్ష్యా విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక అయినందుకు ప్రిన్స్‌పాల్ వందనా బొహరాని మరియు విద్యార్థులను అభినందించారు. పాఠశాల స్థాయి నుండి ఫెన్సింగ్ క్రీడలను లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు నేర్పిస్తున్నామని తెలియజేశారు.

గతంలో కూడా ఫెన్సింగ్ క్రీడలలో లక్ష్యా విద్యార్థులు ప్రతిభ చాటి పలు పతకాలు సాధించారని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ వందన బొహరా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని తెలియజేశారు. రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ క్రీడలలో సత్తా చాటి, జాతీయ స్థాయికి ఎంపికైన నల్లమిల్లి శేష రిషిత్‌రెడ్డి మరియు ఆప్తి వర్ణిక శేఖర్ లకు అభినందనలు తెలిపారు.

## 'ఆదిత్య'లో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ మరియు పి.జి. కళాశాలలో (ఎ) 'అంతర్జాతీ మహిళా దినోత్సవ' వేడుకలు ఘనంగా ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ మహిళ తన కర్తవ్యాలను, భాద్యతలను నిర్వహించి, అటు సంఘంలోను ఇటు ఉద్యోగంలోనూ తన ప్రతిభను కనపరుస్తున్న మహిళలకు మనం ఇచ్చే ఘన సత్కారం ఇలాంటి వేడుకలే అని ఆయన అభిప్రాయపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తను మహిళా కళాశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మార్చి 3వ తేది నుంచి 8వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా కాకినాడ మహిళా పోలీసు విభాగం వారిచే వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే పెయింటింగ్ పోటీలు, ఉచిత వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ మహిళల హక్కులు, సాధికారత, సమానత్వం కోసం శతాబ్దాలుగా సాగుతున్న పోరాటంలో అసువులు బాసిన, పోరాడుతున్న మహిళామణుల స్ఫూర్తిని ఇదే రోజున స్మరించుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్. సత్యవతి, అధ్యాపకులు జి.వి.ఆర్.మూర్తి, మహిళా పోలీస్ కానిస్టేబుల్ ఎమ్.దుర్గాదేవి, మహిళా హోమ్‌గార్డ్. టి.ఎ.ఎమ్.దేవి మరియు సి.హెచ్.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం విజయంతో రాజవొమ్మంగిలో సంబరాలు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ 77461 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడంతో రాజవొమ్మంగిలో టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆధ్వర్యంలో రాజవొమ్మంగి మండలంలో పేరాబతుల రాజశేఖర్ విజయానికి కూటమి నాయకులు కార్యకర్తలు కృషి చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలోపార్టీ కార్యాలయం వద్ద ఎన్ టీ ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి బాణాసంచా కాల్చారు. ముప్పన కేశవ్,మోహన్ కుమార్,మధు,పెదిరెడ్ల సత్తిబాబు, మరిచర్ల శ్రీనివాస్, టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు వున్నారు.

# ఘనంగా శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ జన్మదిన వేడుకలు





కాకినాడ, మేజర్‌న్యూస్ : ఉత్తరాది మఠాధితులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ 52వ జన్మదినోత్సవ వేడుకలు దేశమంతా ఘనంగా జరిగిందని మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ తెలిపారు. సుధా పండితులు శ్రీ కానుగోవి వాసుదేవా ఆచార్ మరియు యువాత్మ సంయుక్త ఆధ్వర్యంలో వినూత్న రీతిలో కార్యక్రమాలు నిర్వహించి గురువుల పట్ల ఉన్న భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తరాది మఠాధికారి సుధా పండితులు జయతీర్థ చార్ పగడాలచే విశేషమైన విహంగ బెలూన్ ను వాసుదేవాచారు ఆవిష్కరించారు. ఆ బెలూన్ పైన గురువుల నామధేయంతో పాటు ప్రత్యేక శ్లోకాలను పొందుపరచడం వీక్షకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రతి ఒక్కరూ ఆ బెలూన్‌పై ఉన్న విషయాలను చదువుకోవడం, శ్రవణం చేసుకోవడంతోపాటు ఫోటోలు తీయడానికి పోటీపడ్డారు. ఈ సందర్భంగా శ్రీ వాసుదేవాచార్ ఆధ్వర్యంలో విశేష అన్నదాన కార్యక్రమం జరిగింది ప్రతి సంవత్సరం స్వామీజీ జన్మదిన వేడుకల సందర్భంగా విశేష కార్యక్రమంతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం ఒక సంప్రదాయంగా చేపట్టామని, దీనిద్వారా ఎంతోమందికి భగవంతుని నివేదిత ప్రసాదాన్ని స్వీకరించడం ద్వారా వారందరూ భగవంతుని అనుగ్రహాన్ని తప్పక పొందుతారని అన్నారు.

ప్రత్యేక హోమ కార్యక్రమాలను నిర్వహించి ఆ పుణ్యాన్ని గురువులకు సమర్పించుకున్నామని వాసుదేవాచార్ వివరించారు. ధన్వంతరి హోమము, మన్యుసూక్త పునఃశ్చరణ చేయడం జరిగిందన్నారు. గురువుల జన్మదినోత్సవం అంటే మధ్వ మతానికి ప్రత్యేక పండుగని, దానిని ఆచరించడం మనందరి కర్తవ్యం అని అన్నారు.

## వీరంపాలెం, చంద్రేడు గ్రామాలలో కలక్టర్ పర్యటన

**- శానిటేషన్, త్రాగునీరు సరఫరా వ్యవస్థ పరిశీలన**
**- కలక్టర్ పి.ప్రశాంతి**



**రంగంపేట, మేజర్ న్యూస్ :** రామన్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్పష్టమైన త్రాగు నీరు ప్రజలకు అందించేలాగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం రంగంపేట మండలం వీరం పాలెం, చంద్రేడు గ్రామాలలో ఎంపిడివో, ఇతర క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది సమక్షంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఇటీవల చంద్రేడు గ్రామంలో డయేరియా కేసు నమోదైందినీ, ఇందుకు శానిటేషన్ , స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా విధానం లో గ్రామ స్థాయి లో తీసుకున్న చర్యలను క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం కోసం రావడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రజలకూ త్రాగునీరు సరఫరా చేస్తున్న ఓ హెచ్ ఆర్ ట్యాంకి నిర్వహణా, క్లోరినేషన్ తదితర అంశాలపై వివరాలు తెలుసు కోవడం జరిగింది. త్రాగునీరు, శానిటేషన్ నిర్వహణ వ్యవస్థ ను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆశా వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు తరచుగా ఇండ్ల ను తరచుగా సందర్శించి ఆరోగ్య పరమైన అంశాలను గుర్తించి తగిన చికిత్స అందించాలన్నారు. వేసవి దృష్ట్యా రానున్న రోజుల్లో వేడి తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవడం పై సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. వీరం పాలెం గ్రామంలో ఓ హెచ్ ఆర్ నిర్వహణా, గ్రామంలో శానిటేషన్ తీరును పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణ పై డోర్ టూ డోర్ ప్రచారం చేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఎంపిడివో వివి సాయి బాబా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరుపుల రాజా ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో పండ్లు పాలు పంపిణీ



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** దివంగత నేత స్వర్గీయ పరుపులు రాజా ద్వితీయ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఏలేశ్వరం నగర టిడిపి పార్టీ కార్యాలయం నదు టిడిపి యువ నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణ స్వామి ఆధ్వర్యంలో దివంగత వరుపులరాజా చిత్రపటా ని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏలేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, బొదిరెడ్డి గోపీ,టిడిపి నాయకులు,రోగులకు పండ్లు పలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గోపి తదితరులుమాట్లాడుతూ దివంగత నేత స్వర్గీయ పరుపులు రాజాతో తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. వరుపుల రాజా వైద్యం,విద్య, పట్ల నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు సూతి బూరయ్య, బుద్ధ ఈశ్వరరావు, జ్యోతుల పెదబాబు,పలివెల శ్రీనివాస్, జగటాపు సూరిబాబు, అరకు రాజు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాగు రవి, జొన్నాడ వీరబాబు, కోనాల వెంకటరమణ ఎండగుడి నాగ బాబు, పలువురు టీడీపీ నాయకులు వరుపుల రాజా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళా ఆర్థిక అభివృద్దే ధ్యేయం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజన మహిళా సాధికారిత, ఆర్థిక స్వావలంబన ధ్యేయంగా కృషి చేస్తున్నామని నవజీవన్ ఆర్గనైజేషన్ ప్రెసెడెంట్ కె.సహదేవయ్య తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, అడ్డతీగల, వై.రామవరం మండలాల్లో హైపర్ ఇంటర్‌నేషనల్ వారి సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ మహిళలను అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నాటుకోళ్ళ పెంపకంలో భాగంగా మహిళా రైతులను ఎంపిక చేసి నాటుకోళ్ళు ఇవ్వడం జరిగింది. దీని ద్వారా మహిళలు ఇంటివద్దే సంపాదన మార్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇంకా అధిక ఆదాయం పొందాలనే ఉద్దేశ్యంతో నాటుకోళ్ళ పచ్చడి తయారీలో శిక్షణ ఇచ్చి, వాటిని మార్కెట్‌లో అమ్ముకునే విధంగా చైతన్యపర్చడం జరిగింది. అలాగే గ్రామాలలో ఉత్సాహం ఉన్న మహిళలను కేవ్స్‌గా ఎంపిక చేసి నాటుకోళ్ళకు వేక్సిన్ వెయ్యటం కోసం వారికి అనేకసార్లు శిక్షణ ఇవ్వడం జరిగింది. దీని ద్వారా గ్రామాలలో కోళ్ళకు వెక్సిన్ వెయ్యటం వలన వారికి ఆదాయ వనరుగా పనిచేస్తుందన్నారు. వీరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో కేవ్స్ ఎంటర్ ప్రైజర్ షిప్ లో భాగంగా ఒకొక్క కేవ్ కి రూ.5000లు ఆర్గనైజేషన్ ద్వారా ఇవ్వడం జరిగింది. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (మెస్మా) ఏర్పాటు చేసుకోవటం కోసం కిరాణా షాప్‌లకు, జెరాక్స్, వెల్డింగ్ అండ్ ఎలక్ట్రికల్ షాప్ కొరకు లోన్‌లు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గిరిజన మహిళలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుంది. మహిళలకు పౌష్టికాహారం దృష్టిలో పెట్టుకుని వారి పెరటి ప్రాంతంలో వివిధ రకాల ఆకుకూరలు, కాయకూరలు పెంచుకొనే విధంగా వారికి కిచెన్ గార్డెన్ విత్తనాల కిట్ లను ఇవ్వడం వంటి కార్యక్రమాలు గిరిజన ప్రాంతంలో చేస్తున్నామని సహదేవయ్య తెలిపారు.

## కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలపై తనిఖీలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపిఎస్., వారి ఆదేశాల మేరకు సామర్లకోట సిఐ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో కొరియర్ సర్వీసెస్, రవాణా ఏజెన్సీలపై మంగళవారం తనిఖీలు, సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో పోలీస్ జగిలాలు, బాంబులను నిర్వీర్యం చేసే విభాగం, స్థానిక పోలీస్ లు పాల్గొనుచున్నారు. కొరియర్ సేవలు, రవాణా సేవలు అందించే ఆఫీస్ లలో దీపావళి బాణాసంచ, ప్రేలుడు పదార్థాలు, పేలుడు సంభవించే గుణం గల రసాయనాలు, మాదకద్రవ్యాలు వంటి వాటి కోసం సోదాలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వస్తువులపై ఆరా తీశారు.

# యోగ సాధన, ధ్యానంతో పరీక్షల్లో విజయం తథ్యం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో అద్భుత విజయాలు సాధించాలంటే యోగ సాధనతో పాటు ధ్యానం అలవర్చుకుని నిత్య సాధన చేసిన నాడు ఏకాగ్రత ఏర్పడి విజయ అవకాశాలు మెండుగా లభించడం తథ్యమని విశ్వమానత సంస్థ ఫౌండర్ చైర్మన్ సంస్కార విద్య మోటివేటర్ అల్లూరి శ్రీనివాస్ చౌదరి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో పదవ తరగతి పరీక్షల్లో అద్భుత విజయాలు సాధించడం ఎలా అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హై స్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. ఈ సదస్సులో విశ్వమానత సంస్థ ఫౌండర్ చైర్మన్ శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ నిత్య యోగ సాధన ద్వారా మాత్రమే మనస్సు ఆధీనం అవుతుందన్నారు. మనస్సు ఆధీనం అవుతేనే ఏకాగ్రత లభిస్తుందన్నారు. విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు లోబడకుండా నిత్య సాధనగా ధ్యానము యోగ సాధన చేయాల్సిందేనన్నారు. జీవితంలో ఏది సాధించాలన్నా ముఖ్యమైనదిగా సరైన ఆలోచన, మంచి మనసు ఉండాలన్నారు. ఇవి సాధ్యపడాలంటే విద్యార్థి ఆరోగ్యంగాఉండాలన్నారు. అందుకు ప్రకృతి సహజమైన ఆహారాన్ని తీసుకుని సమయానుసారంగా సాధన సాగించాలన్నారు. జంక్ ఫుడ్ కు విద్యార్థిని విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. రాబోయే పరీక్షల్లో అద్భుత విజయాలు సాధించాలంటే ప్రతి విద్యార్థి తెల్లవారుజామునే లేచి యోగ సాధన ధ్యానము తప్పనిసరిగా ప్రారంభించాలన్నారు. శ్రద్దవాన్ లభితే జ్ఞానం అనే భగవద్గీత శ్లోక ఆధారంగా కృషి చేసినాడు విజయం లభిస్తుందన్నారు. మానవతా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రశ్నించి తెలుసుకోవాలని, పరిశీలించి నేర్చుకోవాలని, ఆలోచించి అభ్యసించాలని, అర్థం చేసుకుని ఆచరించాలన్నారు. ప్రజ్ఞతో పని చేయాలన్నారు. అనంతరం యోగ సాధన మరియు ధ్యానం ఎలా చేయాలనే అంశాలను క్షుణ్ణంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయిరాం కృష్ణ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి నిర్వహించిన పర్యావరణ సదస్సుకు 200 దేశాల ప్రతినిధులు పాల్గొనగా . యోగ సాధన ధ్యానం సంస్కార విద్య వంటి అంశా ప్రణాళికల ద్వారా విశ్వమానవత సంస్థ ద్వారా యోగ సాధన, ధ్యానం, సంస్కరవిద్య, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను సమాజానికి అందిస్తున్న ఘనత శ్రీనివాస్ చౌదరికే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వమానవత సంస్థ ప్రతినిధి పెమ్మాడి వీరభద్ర వర్మ విశ్వ మానవత యోగ ట్రైనర్స్ మల్లాడి వీణామాధురి, పెమ్మాడి మౌనిక, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అక్కిన చక్రధర్,టీచర్లు వి రాజు జి గోవిందు కే అరుణ కేవీ వీ సత్యనారాయణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాక్ సిరామిక్స్‌లో 54వ భద్రతా వారోత్సవాలు



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట రాక్ సిరమిక్స్ పరిశ్రమలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. హెచ్ ఆర్ అడ్మిన్ టి నీరజ్ కుమార్ భద్రత పతాకాన్ని ఎగురవేసి భద్రత వారోత్సవాలని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల్లో ఉన్న ప్రతి అధికారి, కార్మికులు భద్రత నియమాలు పాటించాలన్నారు. తద్వారా పరిశ్రమ, సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇతర ఉన్నతాధికారులు జనరల్ మేనేజర్ (సప్లై చైన్ మానెజ్మెంట్) రాజిందర్ సింగ్ మాన్, టైల్స్ హెడ్ వినోద పైక వాసుదేవ, శానిటరీ వేర్ హెడ్ చెల్లదురై, పర్చేజ్ హెడ్ వెంకటేశ్వర రావు, ఈ హెచ్ ఎస్ మేనేజర్ బాలాజీ, పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ వి జి ఎస్ కుమార్, ఇతర కంపెనీ అధికారులు, కార్మికులు పాల్గొని భద్రతా ప్రతిజ్ఞ చేశారు. వారం రోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమాలలో అనేక పోటీలను నిర్వహిస్తు, విద్యార్థుల్లో భద్రతా అవగాహన పెంపొందించేందుకు వేట్లపాలెం జడ్పీపీ హై స్కూల్‌లో పోటీలను నిర్వహించి శానిటరీ వేర్ హెడ్ చెల్ల దురై చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. కాగా ఈ ఏడాది "భద్రత మరియు క్షేమం - వికసిత భారత్‌కు కీలకం" అనే నినాదంతో మనం కలిసి ముందుండి, అప్రమత్తంగా ఉండి భద్రతా సంస్కృతిని పెంపొందించాలని హెడ్ హెచ్ ఆర్ అండ్ అడ్మిన్ టి నీరజ్ కుమార్, జనరల్ మేనేజర్ సప్లై చైన్ మానెజ్మెంట్ రాజిందర్ సింగ్ మాన్ ఈ హెచ్ ఎస్ మేనేజర్ బాలాజిలు పిలుపునిచ్చారు.

## ఫస్ట్ఇయర్ ఇంగ్లీష్ పరీక్షకు 358 మంది హాజరు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగిలో మంగళవారం జరిగిన ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పరీక్ష కు 358మంది విద్యార్థులు హాజరైనట్లు సి ఎస్ సంతోషి కుమారి తెలిపారు. 374మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సివుండగా 16మంది విద్యార్థులు గైహరాజరైనట్లు ఆమె తెలిపారు. తహసీల్దార్ అల్లు సత్యనారాయణ,ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు,డీటీ కరీముల్లా,ఎం ఈ ఓలు సత్యనారాయణ దొర,సూరయ్య రెడ్డిలు పరిక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు.

## కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో హుండీల లెక్కింపు

– 17 రోజుల హుండీ ఆదాయం రూ 11,74,660/-



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి (పాదగయ) దేవస్థానం నందు హుండీల లెక్కింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందని, 17 రోజులకు గాను హుండీ ఆదాయం 11,74,660/- సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాసరావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సిఎఫ్ఓ సిహెచ్. రామ్మోహనరావు, ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, జోగా సత్యనారాయణ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగిందన్నారు. మహా శివరాత్రి పురస్కరించుకుని 17 రోజులకుగాను 11,74,660/- రూపాయిలు హుండీ ద్వారా ఆదాయం వచ్చిందని, ఈసారి ఆదాయం బాగా పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్త బృందం, బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది, అర్చకులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయండి

– అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం


**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈ నెల 08న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లాలోని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఐసీడీఎస్, జిల్లా పరిషత్, పంచాయతీ, వైద్య ఆరోగ్యం, పోలీస్, జిల్లా గ్రామీణాభివృద్ధి ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఈకార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మహిళల, బాలికల హక్కులు,సమానత్వం,సాధికారత ప్రత్యేక అంశంగా ఐక్యరాజ్యసమితి ఈ 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని



నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి 1వ తేదీన బేటి బచావో బేటి పడావో కింద మహిళా ఉద్యోగులందరి చేత ర్యాలీ, సైకిల్ ర్యాలీలు, ఆడపిల్లల జన్మదిన వేడుకలు, ఆడపిల్లల పేర్లతో మొక్కలు నాటడం; మూడో తేదీన బాల్య వివాహాల నిర్మూలన, అన్ని మత పెద్దలతో కొవ్వొత్తుల ప్రదర్శన, సంతకం ప్రచారాలు, ప్రతిజ్ఞలు; నాలుగో తేదీన ఆరోగ్యకరమైన, సంతోషకరమైన మహిళల కోసం న్యూట్రిషన్ సెషన్, యోగ, న్యూట్రిషన్ ఎగ్జిబిషన్; ఐదో తేదీన పదో తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న కౌమార బాలికలకు కెరీర్ కౌన్సిలింగ్, అవగాహన కల్పించడం, ఒత్తిడి లేని నిర్వహణ, ప్రస్తుత ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లు, అవకాశాలు; ఆరోవ తేదీన వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సత్కరించడం,మహిళల అక్షరాస్యత, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో మహిళలు రాణించేలా చేయడం; ఏడవ తేదీన మహిళల హక్కులు పీసీపీఎన్డిటి, ఇతర చట్టాలపై అవగాహన, 28 మారథాన్; ఎనిమిదో తేదీన జిల్లాస్థాయి మహిళా దినోత్సవం నిర్వహణ వంటి కార్యక్రమాలు అన్ని సక్రమంగా నిర్వహించేందుకు వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.సమావేశంలో అదనపు ఎస్పీ ఎంజేవీ. భాస్కరరావు, ఐసీడీఎస్ పీడీ కె.విజయ్ కుమారి, డీఆర్డీఏ ఇంచార్జ్ పీడీ ఎ.శ్రీనివాసరావు, డీఎం అండ్ హెచ్ఓ డా.జె.నరసింహ నాయక్,జడ్పీ సీఈఓ లక్ష్మణరావు, డీపీవో వి.రవికుమార్, ఎల్డీఎం సి.హెచ్.ఎస్.వి.ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'మెగా ఎంఎస్ఎంఈ అవగాహన ప్రచార కార్యక్రమం'

– వారం రోజులపాటు నిర్వహణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం యొక్క 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా వారం రోజులపాటు మెగా ఎంఎస్ఎంఈ అవగాహన ప్రచార కార్యక్రమాల్ని ప్రారంభించింది. అందులో భాగంగా కాకినాడలోని ప్రజ్ఞ కన్వెన్షన్ హాల్ నందు యూనియన్ బ్యాంక్ కేంద్ర కార్యాలయ జెనెరల్ మేనేజర్ జి.ఎన్.వి.రమణ మరియు విశాఖపట్నం ఫీల్డ్ జనరల్ మేనేజర్ షాలిని మీనన్ ఈ మెగా ఎంఎస్ఎంఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బ్యాంక్ యొక్క ప్రధాన ఎంఎస్ఎంఈ రుణాలైన ఎంఎస్ఎంఈ సూపర్‌ఫాస్ట్, యువశక్తి, యూనియన్ నారీశక్తి, ఇతర ప్రభుత్వ పథకాలు మరియు ఆర్థిక అక్షరాస్యత వంటి వాటిని వక్తలు సభికులకు వివరించారు. రీజినల్ హెడ్ సాయి మనోహర్ కాకి, డెప్యూటీ రీజినల్ హెడ్ నారాయణ, యూనియన్ బ్యాంక్ వివిధ బ్రాంచి మేనేజర్లు, ఇతర సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.ఈ కార్యక్రమంలో డిఐసి జిఎం గణపతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్‌డిఏ ఎ.శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## ఘనంగాతోట శ్రీ రాంజీ పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రివర్యులు జగ్గంపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గౌరవ తోట నరసింహం ముద్దుల తనయుడు యువ నాయకుడు తోట శ్రీ రాంజీ గారి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి పూలమాలలు వేసి, బొకేలతో సత్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, కరటూరి వీర్రాజు,గుర్రం మహాలక్ష్మి, వరుపుల సూరిబాబు, నక్కిరెడ్డి విష్ణు, గిడియాల పెద్దకాపు, పోట్రు వీర్రాజు, గాది కృష్ణ, పైలా చైతన్య, వీర్రాజు, సాపిరెడ్డి సత్తిబాబు, మొగిలి శ్రీను మండపాక బాబి,పల్లపాటి రాజు, అధిక సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కాలేజీలో ఘనంగా ఏర్పాట్లు చేయాలి

– ఆర్ట్స్ కాలేజీలో మహిళా దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

– వేడుకల సందర్భంగా అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కాలేజీలో అధికారులు భారీగా ఏర్పా ట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్ర శాంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖ ల అధికారులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లాడుతూ ఆర్ట్స్ కాలేజీలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తెలిపారు. పోలీసు, పరిశ్రమల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, మెప్మా పిడి, డిఆర్డిఏ పిడి, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మహిళల్లో చైతన్యం కలిగించే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పా టు చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక నివేదిక అందచేయాలని పేర్కొన్నారు.

-రానున్న నాలుగూ రోజులు..

5.3.2025 వ తేదీ న సంక్షేమ హాస్టళ్లు కెరీర్ అవకాశాలు, సెల్ఫ్ డిఫెన్స్ క్లాసు స్ట్రెస్ ఫ్రీ మేనేజ్మెంట్, బొమ్మూరులో ఇంటింటా గోడ పత్రిక అంటించుట, 6.3.2025 వ తేదీన నర్సరీస్,ఆర్టీసీ కాంప్లెక్స్ లో పని చేయుచున్న మహిళలతో, మహిళా చట్టాలు లేబర్ చట్టాలు అవగాహన కల్పించుట 7.3.2025 వ తేదీన మహిళా ప్రాం గణం, బొమ్మూరులో ఆరోగ్యశాఖ అధికారులు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లకు మహిళా చట్టాలు సమ స్యలపై సమావేశం 8.3.2025 వ తేదీన ఆర్ట్స్ కాలేజీలో మహిళా దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పి.డి.,కే విజయ కుమారి, జిల్లా పరిశ్రమల శాఖ డిఐఓ వణి ధర్ రామన్, అడిషనల్ ఎస్పీ ,ఎన్.బి.యం. మురళీకృష్ణ,డిఎంఅండ్ హెచ్ఓ,కె .వెంకటేశ్వర రావు, డిఆర్‌డిఎ,పిడి,ఎన్ వివి ఎస్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## బస్‌షెల్టర్ స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్



రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ : రాజవొమ్మంగిలో బస్ షెల్టర్ స్థలాన్ని స్థానిక తహసీల్దార్ అల్లు సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. గిరిజన నాయకులు తహసీల్దార్ కు ఇచ్చిన వినతి పత్రం మేరకుఐటీడీఏపి ఓ కట్టా సింహాచలం ఆదేశాలు మేరకు పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న స్థలాన్ని తహసీల్దార్ పరిశీలించారు. నాయకులు గంపా నాగరాజు, పప్పుల అప్పారావు, విఆర్‌వో ద్రాక్షయని వున్నారు.

## వేట్లపాలెం హత్యల కేసులో 20 మంది ముద్దాయిలు విడుదల -ఆందోళనలో గ్రామస్తులు

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో రెండు కుటుంబాల మధ్యలో ఇంటి నిర్మాణ విషయంలో జరిగిన వివాదంలో ఒక వర్గానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గ్రామంలోని మాల చెరువు వద్ద కాల్దారి కుటుంబీకులు ఇంటి నిర్మాణం చేపట్టుతుండగా అదే ప్రాంతానికి చెందిన బచ్చుల కుటుంబాలకు చెందిన పలువురు కాల్దరి కుటుంబం పై కత్తులతో, ఇనుప రాడ్ లతో దాడి చేసిన ఘటనలో కాల్దారి కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ఆ కేసులో 23 మందిని పోలీసులు ముద్దాయిలుగా గుర్తించి, కేసులు నమోదు చేసి కోర్టుకు అప్పగించారు.

అయితే కోర్టు రిమాండ్ అనంతరం ఏవన్, ఏటు, ఏత్రీ ముద్దాయిలు మినహా 20 మంది విడుదలై రావడంతో ఇరు కుటుంబాల మధ్య పాత కక్షలు నేపథ్యంలో మరల వివాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో ఒక ఏఎస్ఐ మూర్తి మాత్రమే పోలీస్ పికెట్ లో కొనసాగుతుండగా మరలా వివాదాలు తెరకెక్కితే వాటిని క్రమబద్ధీకరించేందుకు అవసరమైన పోలీసు బందోబస్తును గ్రామంలో ఏర్పాటు చేయాలని, తద్వారా గ్రామంలో శాంతిభద్రతలను నెలకొల్పి ప్రజల్లో భయాన్ని తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జెఎన్టీయుకెలో 'కె12 టెక్నో సర్వీసెస్' ప్లేస్‌మెంట్ డ్రైవ్







కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో మంగళవారం ఉదయం ఐఐఐపి&టి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎస్ఎంఎస్) విభాగం సెమినార్ హాలు నందు ఎంబిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రముఖ ఎడ్యుటెక్ సంస్థ బెంగుళూరులోని కె12 టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంబిఏ ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుని ఇంటర్వ్యూలో మెరుగైన ప్రతిభ కనబర్చి ప్లేస్‌మెంట్ సాధించాలని సూచించారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారు బెంగుళూరులోని కె12 టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్ (బిడిఎం)గా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. కె12 టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ లేఖా శరణ్య మాట్లాడుతూ బెంగుళూరు ప్రధాన కేంద్రంగా ఉన్న తమ కంపెనీ దేశవ్యాప్తంగా బెంగుళూర్, చెన్నై, ముంబై, పూనే, ఢిల్లీ, కోల్‌కత్తా హైదరాబాద్ వంటి మెట్రోపాలిటన్ నగరాలలో 100 పాఠశాలలను నిర్వహిస్తుందన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైనవారికి రూ.5లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందన్నారు. అనంతరం ఆమె కె12 టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రొఫైల్‌ను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు 40మంది విద్యార్థులు హాజరు కాగా వారికి ఆన్‌లైన్ పరీక్ష మరియు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారిలో 13మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఎస్ఎంఎస్) అధ్యాపకులు, ఎంబిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థితిగతులపై క్షేత్రస్థాయి సర్వే వేగవంతం చేయాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎంఎస్ఎంఈ) పరిశ్రమల స్థితిగతులపై క్షేత్రస్థాయిలో చేపట్టిన సర్వేను వేగవంతం చేసి ఈనెల 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. వేసవి కార్యచరణ ప్రణాళిక, వర్క్ ఫ్రం హెూం, ఎంఎస్ఎంఈ, గ్రామ/వార్డు సచివాలయాల హౌస్ హెూల్డ్ సర్వేల పురోగతిపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యం, పరిశ్రమల శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సర్వేల నిర్వహణ, చిన్నారులకు ఆధార్ నమోదు వంటి అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో జరిగే ఎంఎస్ఎంఈ సర్వే ద్వారా వ్యాపారాలకు సంబంధించి ప్రతి షాపు, పరిశ్రమల నుంచి పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేసి, ప్రత్యేక యాప్‌లో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వేకు సంబంధించి 78,299 లక్ష్యంగాను ఇప్పటివరకు 73, 330 పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన సర్వే ప్రక్రియను వేగవంతం చేసి మార్చి15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు వర్క్ ఫ్రం హెూం, గ్రామ /వార్డు సచివాలయాల్లో హౌస్ హెూల్డ్ సర్వేలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో ఉన్న సచివాలయం సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఈ సర్వేల్లో పురోగతి కనబరచాలన్నారు. వేసవి తాగునీరుకు సంబంధించి అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని, పగటి ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తతో వ్యవహరించి ఎక్కడ తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు తాగునీరు నాణ్యతపై పరీక్షలు చేయించాలన్నారు. 0-5 సంవత్సరాల లోపు చిన్నారులందరికి ఆధార్ సంఖ్య నమోదు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు షణ్మోహన్ అధికారులకు సూచించారు.సమావేశంలో జేడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీపీవో రవికుమార్, డీఎం అండ్ డా. నరసింహ నాయక్, పరిశ్రమల శాఖ డీఎం పీహెచ్.గణపతి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ ఎన్.భారతి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభకి జగ్గంపేట నుంచి భారీస్థాయిలో జనసేన నాయకులు కార్యకర్తలు హాజరవ్వాలని పిలుపునిచ్చిన తుమ్మలపల్లి రమేష్

– జగ్గంపేటలో జనసేన పార్టీ విస్తృత సాయి సమావేశం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటటౌన్‌లో స్థానిక కృష్ణవేణి థియేటర్ వద్ద జనసేన పార్టీ విస్తృతసాయి సమావేశం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 14న పిఠాపురం నియోజకవర్గ చిత్రాడ గ్రామంలో నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభ కోసం ప్రత్యేకంగా ఈ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా హాజరరాయ్యి చర్చించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారి సూచనల మేరకు ఈనెల 14న పిఠాపురం నియోజకవర్గ చిత్రాడ గ్రామంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభ కోసం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ఆవిర్భావ సభకు జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలను భారీ స్థాయిలో పిఠాపురం తీసుకు వెళ్లడానికి ఏర్పాటు చేస్తున్నామని, అలాగే నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లో నాలుగు కమిటీలు ఏర్పాటు చేశామని ప్రతి కమిటీ లో 5 మంది సభ్యులు ఉంటారు అని, ఈ ఫైవ్ మెన్ కమిటీ ప్రతి గ్రామం వెళ్లి ఆవిర్భావ సభ కి ప్రజలు భారీ స్థాయి లో హాజరు అవ్వడానికి పనిచేస్తుంది అని తెలియచేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, ఎంపీటీసీ దొడ్డా శ్రీను, ఎంపీటీసీ గోకేడ రాజా, ఎంపీటీసీ చక్రారావు, జిల్లా కోఆర్డినేటర్ సూరంపాలెం బాలు, సీనియర్ నాయకులు మేడిబోయిన శ్రీను, కుంచె కోటి, కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి ఐరాజు,జగ్గంపేట మండలం అధ్యక్షులు మరిసే రామకృష్ణ, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ నరసింహం, ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్, గంధం ప్రభాకర్, సింగలూరి రాందీపు పాఠంశెట్టి రమేష్,నల్లల శివ,సత్యంశెట్టి గణేష్,గంటా తేజ, నాయుడు, చల్లా లక్ష్మి, డాక్టర్ నాని, మిరియాల గాంధీ,గోన శివ, సద్గురుమూర్తి, గంటా తేజ, రాజనాల శ్రీను, సూరపురెడ్డి నరేష్, సుంకర శ్రీను, గంధం శ్రీనివాస్,అడబాల వీరబాబు ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'లైన్ మెన్ దివస్' - విద్యుత్ ఉద్యోగులకు సన్మానం







**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మార్చి 4 వ తేదీన లైన్ మెన్ దివస్ (లైన్ మెన్ దినోత్సవం)గా ప్రకటించిన సందర్భంగా రంపచోడవరం ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. గాబ్రియేల్ ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ సేవలు అందించిన నలుగురు విద్యుత్‌శాఖ ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతల్లో కొనుతూరి కృష్ణ లైన్ ఇన్స్పెక్టర్, జె.దేవేందర్ అసిస్టెంట్ లైన్ మెన్, యమ్. డి.రాజ్వాన్ లైన్ మెన్, గ్రేడ్-2 లైన్ మెన్ ఎస్.కన్నపురాజు దొర లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వారికి సాలువాలు కప్పి మెమెంటో లతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ లైన్ స్టాఫ్ అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే వినియోగదారులకు నిరంతరం విద్యుత్ అందించడం, పకృతి వైపరీత్యాలు, వరదలు వచ్చినప్పుడు విద్యుత్ పునరుద్ధరించడంలో వీరు చేసిన సేవలను అభినందించారు. అదేవిదంగా పనిచేసే సమయంలో భద్రతా ప్రమాణాలు అంతే ముఖ్యమని, మీ కుటుంబం మీపై ఆధారపడి ఉందనే విషయం దృష్టిలో ఉంచుకుని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, జూనియర్ ఇంజనీర్లు, డివిజన్ ఆఫీస్ సిబ్బంది ఫీల్డ్ స్టాఫ్ పాల్గొన్నారు.

చింతూరు ఉద్యోగికి ఢిల్లీలో అవార్డు ..తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మార్చి 4 వ తేదీన లైన్ మెన్ దివాస్ (లైన్ మెన్ దినోత్సవం)గా ప్రకటించిన సందర్భంగా రంపచోడవరం డివిజన్ పరిధిలోని చింతూరు సబ్ డివిజన్‌లో లైన్ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న కె.గణేష్ ఉత్తమ సేవలు అందించినందున ఢిల్లీలో జరుగుతున్న లైన్ మెన్ దివస్ కార్యక్రమంలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ ఆథారిటీ చైర్మన్ ఘనశ్యామ్ చేతుల మీదుగా ఉత్తమ లైన్ మెన్ అవార్డు అందుకోవడం జరిగిందని రంపచోడవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.గాబ్రియేల్ తెలిపారు.